





# ఉద్యోగులు టీజీఈ హైట్స్‌లో భాగస్వామ్యం కావాలి

## డిప్యూటీ సీఈఓ ఏలూరి శ్రీనివాసరావు

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం పోలేపల్లి లోని టీజీఈ హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ తరఫున నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ హాజరయ్యారు. ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ టీజీఈ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు పనులు వేగవంతంగా పూర్తి అవుతు న్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని మరియు నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని , ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చ్ 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి శ్రీనివాసరావుని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, మరియు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



